

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 338 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శనివారం 26-04-2025 |
|---|---|---|---|---|---|



విలేకరులు కావలెను

పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...

వి. లింగమూర్తి
ఎడిటర్ . కర్నూలు జిల్లా
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
సెల్...9000367833
సెల్...8074937223


# అమరావతి అక్షయపాత్ర

## ప్రధానికి వివరించిన సీఎం చంద్రబాబు.... పునఃప్రారంభానికి రావాలని మోదీకి ఆహ్వానం

- రాజధాని నిర్మాణంపై ప్రజెంటేషన్
- తన ఆలోచనలను పంచుకున్న ప్రధాని..
- పచ్చదనం విస్తరణకు పెద్దపీట వేయాలని సూచన
- ప్రపంచస్థాయి రాజధాని నిర్మిస్తామన్న సీఎం
- ఉగ్రవాద నిర్మూలన చర్యలకు సంపూర్ణ మద్దతు



'ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాజధాని అమరావతి పనులను ప్రారంభించడానికి రావాలంటూ ఆహ్వానం పలికారు.

**దిల్లీ :** ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాజధాని అమరావతి పనులను ప్రారంభించడానికి రావాలంటూ ఆహ్వానం పలికారు. శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు లోక పునఃప్రారంభం-2025తో కూడిన ఆహ్వాన పత్రాన్ని సమర్పించి రాష్ట్ర రాజధానిని భవిష్యత్తు అవసరాలు తీర్చే నగరంగా ఎలా తీర్చిదిద్దనున్నదీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అమరావతిని రాష్ట్రంలోని 26 జిల్లాలవాసుల అవసరాలు తీర్చే



కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసానికి చేరుకున్న చంద్రబాబు ఆయనతో 1.15 గంటల పాటు సమావేశమయ్యారు. అమరావతి నగరంగా తీర్చిదిద్దనున్నామని వివరించారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించే అక్షయపాత్రలా తయారు చేయాలన్నది ముఖ్య ఉద్దేశమని చెప్పారు. 2015 అక్టోబరులో ప్రధాని చేతులమీదుగా శంకుస్థాపన చేసుకున్న రాజధాని నిర్మాణం తదనంతర పరిణామాల కారణంగా ఎలా నిలిచిపోయిందీ వివరించారు. ఇప్పుడు కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో ఎలా పునఃప్రారంభించబోతున్నట్లు వివరించారు. పర్యావరణం, పౌరజీవనం మధ్య సమతౌల్యం పాటిస్తూ రూపొందించిన మాస్టర్‌ప్లాన్ గురించి ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తన ఆలోచనలను పంచుకున్నారు. రాజధాని ప్రాంతంలో పచ్చదనం విస్తరణ కోసం జపాన్‌లో అనుసరిస్తున్న మియావాకి విధానం గురించి చెప్పారు. వేగంగా పచ్చదనం విస్తరింపజేయడానికి ఈ విధానం బాగా ఉపయోగపడుతుందని సూచించారు. వాటన్నింటినీ ఆచరణలో పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానికి హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు పురోగతి గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిన తర్వాత విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి పుంజుకొని క్రమంగా పట్టాలెక్కుతోందని వివరించారు. రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణం, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వపరంగా మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు చెప్పారు. బీపీసీఎల్-ఆరామ్‌కోల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయబోయే ఈ రిఫైనరీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ఎలా సానుకూల ప్రభావం చూపబోయేదీ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానిని కలిసిన వెంటనే పహల్గాం ఉగ్రవాద దాడి గురించి మాట్లాడారు. ఆ దుర్ఘటన అనంతరం తీసుకున్న చర్యలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ దుర్ఘటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వపరంగా అండగా నిలిచినట్లు వివరించారు. దేశభద్రత విషయంలో కేంద్ర

..2వ పేజీలో



## ఆర్బీఐ 2025 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని టన్నుల బంగారం కొనుగోలు చేసిందో తెలుసా?

RBI Gold Reserve: అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గుతున్న దృష్ట్యా, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్ర బ్యాంకులు యూఎస్ ట్రెజరీపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బంగారు నిల్వలను ఆర్బీఐ..

RBI Gold Reserve: బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో 2025 ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ విధంగా ప్రపంచ మార్కెట్లో కొనసాగుతున్న అస్థిరత మధ్య రిజర్వ్ బ్యాంక్ తన సురక్షిత ఆస్తుల మొత్తాన్ని పెంచుకుంది. 2017 తర్వాత ఆర్‌బిఐ ఒక సంవత్సరంలో ఇంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేయడం ఇది రెండోసారి.

**మార్చి 2025 వరకు ఆర్‌బిఐ వద్ద బంగారం ఎంత? ...** భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, US డాలర్‌లో హెచ్చుతగ్గులు, US ప్రభుత్వ బాండ్ల పతనం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక కేంద్ర బ్యాంకులు భవిష్యత్తులో ఎటువంటి ప్రమాద పరిస్థితిని నివారించడానికి తమ బంగారు నిల్వలను పెంచుకోవడం అవసరమని భావించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. కొత్త డేటా ప్రకారం.. మార్చి 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం మొత్తం 879.6

..2వ పేజీలో



# విడదల రజిని రూ.5 కోట్లు డిమాండు చేశారు..

- లేకపోతే క్రషర్ మూయించేస్తానని బెదిరించారు
- అది జరిగిన 6 రోజుల్లోనే స్టోన్ క్రషర్‌లో సోదాలు
- విజిలెన్స్ డీజీ అనుమతి లేకుండానే ఆర్‌వీఈవో జాషువా తనిఖీలు
- రజిని మరిది గోపి రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఏసీబీ

'నా నియోజకవర్గంలో మీ క్రషర్ నడవాలంటే రూ.5 కోట్లు ఇవ్వండి. లేదంటే దాన్ని మూయించేస్తా. మిమ్మల్ని చంపించేస్తా' అంటూ వైకాపా నాయకురాలు, నాటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజని.. పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని తీవ్రంగా బెదిరించారని ఏసీబీ తేల్చింది.

**అమరావతి:** 'నా నియోజకవర్గంలో మీ క్రషర్ నడవాలంటే రూ.5 కోట్లు ఇవ్వండి. లేదంటే దాన్ని మూ యించేస్తా. మిమ్మల్ని చంపిం చేస్తా' అంటూ వైకాపా నాయకు రాలు, నాటి చిలకలూరిపేట ఎ మ్మెల్యే విడదల రజని.. పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబా లాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని తీవ్రంగా బెదిరించారని ఏసీబీ తేల్చింది. ఈ క్రషర్ భాగస్వాముల్లో ఒకరైన ఎన్.చలపతిరావును 20 20 సెప్టెంబరు 4న తన కార్యాల యానికి పిలిపించిన రజిని.. తాను అడిగినంత డబ్బు ఇవ్వకపోతే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉం టుందంటూ ఆమె పీఏ రామకృ ష్ణతో హెచ్చరించారని నిర్ధారించిం ది. ఈ సంఘటన జరిగిన ఆరు రోజుల్లోనే పదో తేదీన గుంటూరు జిల్లా అప్పటి ఆర్‌వీఈవో పల్లె జాషువా ఈ క్రషర్‌లో తనిఖీలు చేసి యాజమాన్యంపై ఒత్తిడి పెంచారని

..2వ పేజీలో



# మరోసారి పాక్‌ను ఓడించాలి

- ప్రధాని మోదీ... ఇందిరను ఆదర్శంగా తీసుకోవాలి
- పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య: సీఎం రేవంత్‌రెడ్డి
- పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ

**హైదరాబాద్ :** పహల్గాంలో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిని ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మరోసారి పాకిస్థాన్‌ని ఓడించాలని, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ని భారత్‌లో కలపాలని ప్రధాని మోదీకి సూచించారు. ఉగ్రవాదుల దాడిలో మరణించినవారికి నివాళిగా, బాధితులకు సంతాప సూచకంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఇది భావోద్వేగమైన సందర్భం. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా' అని అన్నారు. భారత్.. ప్రశాంతంగా అభివృద్ధి పథంలో వెళ్తుండటాన్ని జీర్ణించుకోలేక దేశంలోకి చొచ్చుకుని వచ్చి పర్యాటకుల

# కూటమి నేతలమంతా మనస్ఫూర్తిగా.... కలిసి పనిచేస్తున్నాం..!!

'ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం.. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని నిరూపిస్తున్నాం.

## పిఠాపురంలో సామాజిక వైద్యశాలను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు శంకుస్థాపన

- మోదీ, చంద్రబాబు నేతృత్వంలో ప్రగతి పథంలో రాష్ట్రం
- ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని మరీ హామీలు నెరవేరుస్తున్నాం..
- అభివృద్ధి, ప్రజాసంక్షేమంతో ముందుకెళ్తున్నాం
- రైతులకు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేత
- శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చర్యలు ఉంటాయి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

..2వ పేజీలో



**కాకినాడ :** 'ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం..ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని నిరూపిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని మరీ హామీలు నెరవేరుస్తున్నాం..అభివృద్ధి, ప్రజాసంక్షేమంతో ముందుకెళు_న్నాం' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించిన ఆయన ఉప్పాడలో తితిదే కల్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలులో సీతారామస్వామి ఆలయ రథశాల, ప్రాకార మండపాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. పిఠాపురంలో సామాజిక వైద్యశాలను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ తెదేపా నేత వర్మ, భాజపా, జనసేన నేతలమంతా మనస్ఫూర్తిగా ప్రభుత్వంలో కలిసి పనిచేస్తున్నామన్నారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు ఉంటాయని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలో గత 9 నెలల్లో రూ.100 కోట్లపైగా విలువైన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేశామని పవన్‌కల్యాణ్ తెలిపారు. పిఠాపురం 30 పడకల సామాజిక ఆసుపత్రిని రూ.34 కోట్లతో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా మార్చేందుకు శంకుస్థాపన చేశామన్నారు. యు.కొత్తపల్లిలో

# అమరావతి అక్షయపాత్ర

**(మొదటిపేజీ తరువాయి)** ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. గతంలో ప్రధానిని కలిసినప్పుడు వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని బహూకరించడం, శాలువాతో గౌరవించడం వంటివి చంద్రబాబు సంప్రదాయంగా పాటించేవారు. పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో ఈసారి వాటికి దూరంగా ఉన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు

**అమరావతి అభివృద్ధిలో కొత్త అధ్యాయం: - ఎక్స్‌లో వివరించిన చంద్రబాబు**

అమరావతి అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని ప్రధానమంత్రితో భేటీ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్'లో పేర్కొన్నారు. "అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. మన ప్రజారాజధాని నిర్మాణం అతి త్వరలో ప్రారంభమవుతోంది. రాష్ట్ర భవిష్యత్తులో ఇదో మైలురాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభించడానికి రాష్ట్ర ప్రజల తరఫున ప్రధానమంత్రిని ఆహ్వానించాను" అని పేర్కొన్నారు.

**రాయలసీమలో డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్..** ప్రతి విషయంలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటున్నందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాయలసీమలో కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లు, డ్రోన్‌సిటీ అభివృద్ధి ప్రణాళికల గురించి ప్రధానికి వివరించి వాటికి తగిన సాయం చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు సంబంధించిన ప్రణాళికలను ప్రధానికి వివరించి కేంద్రం మద్దతు కోరారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి రావాలని ప్రధానిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

### కూటమి నేతలమంతా మనస్ఫూర్తిగా

## కలిసి పనిచేస్తున్నాం

రూ.2 కోట్లతో తితిదే కల్యాణ మండపం, గొల్లప్రోలులో 150 ఏళ్ల చరిత్ర ఉన్న సీతారామస్వామి దేవస్థానంలో మందిరం, రథశాలకు రూ.48 లక్షలు, చేబ్రోలులో రూ.1.32 కోట్లతో చేపట్టిన సీతారామస్వామి ఆలయ ప్రాకార మండప పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళల ఆర్థికాభివృద్ధికి ఉచిత దర్జీ శిక్షణ ప్రారంభించిందని..పిఠాపురం నియోజకవర్గంలో 3,456 మందికి రూ.8.64 కోట్ల విలువైన కుట్టుమిషన్లు పంపిణీ చేశామన్నారు. 2వేల టార్పాలిన్లు రైతులకు ఉచితంగా ఇచ్చామన్నారు. 50 శాతం రాయితీపై 103 రొటోవేటర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు అందజేశామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గంలో రూ.18.02 కోట్ల విలువైన 31 కి.మీ. పొడవైన 276 సీసీ రోడ్లు.. రూ.3 కోట్లతో 5కి.మీ. బీటీ రోడ్లు.. రూ.8.68 కోట్లతో 431 గోకులాలు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, జగ్గంపేట, కాకినాడ గ్రామీణం ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, పంతం నానాజీ, ఎమ్మెల్సీలు పి.హరిప్రసాద్, కర్రి పద్మశ్రీ, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, పెండెం దొరబాబు, భాజపా ఇన్‌ఛార్జి కృష్ణంరాజు, జనసేన ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మరోసారి పాక్‌ను ఓడించాలి

**(మొదటిపేజీ తరువాయి)** ప్రాణాలు తీయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. రాజకీయాలకు, పార్టీల సిద్ధాంతాలకు అతీతంగా అంతా ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో కేంద్రానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర



ప్రభుత్వం తరఫున వేల మందితో ర్యాలీ చేపట్టామని చెప్పారు. "అందరం ఏకమై ఉగ్రవాదాన్ని అంతమొందించి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నా. ఆయా కుటుంబాలకు అండగా నిలబడతాం. 1967, 1971లలో ఉగ్రవాదులు ఇలాంటి దాడులే చేస్తే ఇందిరాగాంధీ దీటైన జవాబు ఇచ్చారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని వాజ్‌పేయి దుర్గామాతతో పోల్చారు. దుర్గామాత భక్తులుగా ప్రధాని మోదీ... ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలి. కోట్లాది భారతీయులంతా మీకు(మోదీకి) మద్దతుగా ఉన్నారు. మరోసారి పాకిస్థాన్‌ని ఓడించాలి. ఆ దేశాన్ని రెండు ముక్కలు చేయాలి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ని భారత్‌లో కలపాలి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**హాజరైన 100 దేశాల ప్రతినిధులు..** పీపుల్స్ ప్లాజా నుంచి మొదలైన ర్యాలీలో యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. జాతీయ జెండా పట్టుకొని పాకిస్థాన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముస్లింలు నలుపు రంగు రిబ్బన్‌లు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'లో పాల్గొనడానికి వచ్చిన సుమారు 100 దేశాల ప్రతినిధులు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రజలంతా ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సెల్‌ఫోన్‌లో లైట్లు వెలిగించి తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సీఎస్ శాంతికుమారి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, దానం నాగేందర్, ఎమ్మెల్సీ విజయశాంతి, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ నేతలు జగ్గారెడ్డి, వి.హనుమంతరావు, మధుయాష్కీ గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, శాప్ ఛైర్మన్ శివసేనారెడ్డి సహా పలువురు పాల్గొన్నారు.

### ఆర్బీఐ 2025 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని టన్నుల బంగారం

## కొనుగోలు చేసిందో తెలుసా?

(మొదటిపేజీ తరువాయి)

టన్నులకు చేరుకుంది. గత సంవత్సరం ఇదే కాలంలో ఇది 822.1 టన్నులు.

ET **నివేదిక ప్రకారం..** 2021-22లో RBI 66 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీని తరువాత FY23, FY24 లలో వరుసగా 35 టన్నులు, 27 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ముఖ్యంగా నవంబర్ 2024లో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డాలర్‌లో చాలా అస్థిరతలు ఏర్పడ్డాయి. ఇది బంగారానికి డిమాండ్‌ను పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గుతున్న దృష్ట్యా, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్ర బ్యాంకులు యూఎస్ ట్రెజరీపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బంగారు నిల్వలను పెంచుతున్నాయని నువామా కరెన్సీ, వస్తువుల విభాగాధిపతి సజల్ గుప్తా అన్నారు.

**ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా పెరిగింది:** భారతదేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా గత సంవత్సరం 8.7 శాతంగా ఉండగా, 2025 ఏప్రిల్ 11 నాటికి 11.8 శాతానికి పెరిగింది. ఈ కాలంలో బంగారం ధరలు 30 శాతానికి పైగా పెరగడంతో రిజర్వ్ బ్యాంక్ తన పెరిగిన బంగారు నిల్వల నుండి ప్రయోజనం పొందింది

## పహల్గామ్ ఉగ్రదాడి ఎఫెక్ట్..

### ఆగిపోయిన రాజస్థాన్ యువకుడి పెళ్లి!

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే అట్టారి-వాఘా సరిహద్దును మూసివేయడం.



ప్రభుత్వం విధించిన ఈ ఆంక్షతో నిశ్చితార్థం వరకు వచ్చిన రాజస్థాన్‌కు చెందిన సైతాన్‌సింగ్ అనే వ్యక్తి పెళ్లి ఆగిపోయింది. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్‌కు చెందిన సైతాన్‌సింగ్ అనే వ్యక్తికి పాకిస్థాన్ చెందిన యువతితో కుటుంబ సభ్యులు పెళ్లి నిశ్చయించారు. ఇక పెళ్లి దగ్గర పడుతుండడంతో పెళ్లి పనులు కూడా చేపట్టారు. దాదాపు పెళ్లికి అన్ని ఏర్పాట్లు చేసేశారు. పెళ్లి పనుల నిమిత్తం పెళ్లి కొడుకు బంధువులు కొంత మంది పాకిస్థాన్‌లోని పెళ్లి కూతురు ఇంటికి వెళ్లారు. అయితే ఇంకొన్ని రోజుల్లో పెళ్లి జరగాల్సి ఉంది. అయితే ఇంతలోనే పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. ఈ మారణహోమంలో 28 మంది అమాయ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ ప్రభుత్వం ఐదు కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే అట్టారి-వాఘా సరిహద్దును భారత్ మూసివేసింది. దీంతో పాక్-భారత్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో నిశ్చితార్థం దాకా వచ్చిన సైతాన్ సింగ్ వివాహం నిలిచిపోయింది. అయితే తన పెళ్లి ఆగిపోవడంపై వరుడు సైతాన్ సింగ్ %ూచీ×%తో మాట్లాడుతూ ఇలా అన్నారు. ఉగ్రవాదులు చేసింది తప్పు.. దురదృష్టకర దాడి భారతదేశంలోని అనేక మంది అమాయక పౌరుల జీవితాలతో తమ కుటుంబాన్ని ప్రభావితం చేసిందన్నారు. పాక్ వ్యతిరేకంగా భారత్ తీసుకున్న నిర్ణయంతో సరిహద్దులు మూసివేశారు. దీంతో మేం ఇప్పుడు పాకిస్థాన్‌కు వెళ్లలేకపోతున్నాం. ఇప్పుడు ఏమి జరుగుతుందో చూడాలి మరి అన్నారు.

# విడదల రజిని రూ.5 కోట్లు డిమాండు చేశారు..

**(మొదటిపేజీ తరువాయి)** పేర్కొంది. 'ఎమ్మెల్యే చెప్పినట్లుగా ఆమెతో సెటిల్ చేసుకోండి. లేదంటే క్వారీపై కేసు పెట్టిస్తా. వ్యతిరేకంగా నివేదిక పంపించి రూ.50 కోట్లు జరిమానా విధిస్తా' అంటూ జాషువా బెదిరించారని వెల్లడించింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో క్రషర్ యాజమాన్యం రజినికి రూ.2 కోట్లు, ఆమె మరిది గోపి, ఆర్‌వీఈవో జాషువాకు రూ.10 లక్షల చొప్పున చెల్లించారని పేర్కొంది. క్రషర్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసులో మూడో నిందితుడిగా ఉన్న విడదల గోపి రిమాండ్ రిపోర్టును ఏసీబీ అధికారులు.. ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానానికి సమర్పించారు. ఇప్పటివరకూ దర్యాప్తులో గుర్తించిన అంశాలు, సాక్షుల వాంగ్మూలాలను ఇందులో పొందుపరిచారు. ప్రధానాంశాలివి. ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్‌వీఈవో జాబ్‌ఛార్ట్ ప్రకారం.. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎక్కడైనా తనిఖీలు చేపట్టాలంటే శాఖ డైరెక్టర్ జనరల్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. తనిఖీలో గుర్తించిన అంశాలతో నివేదిక సమర్పించాలి. అయితే అప్పట్లో ఆర్‌వీఈవోగా ఉన్న జాషువా మాత్రం.. విజిలెన్స్ డీజీని అనుమతే అడగలేదు. గనులు, రెవెన్యూ శాఖాధికారులను పిలిపించి శ్రీలక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్‌లో ఆయన సొంతంగా సోదాలు చేయించారు. తర్వాత కూడా తనిఖీలపై విజిలెన్స్



డీజీకి నివేదిక సమర్పించలేదు. వీటి గురించి రికార్డుల్లోనూ ఎక్కడా ప్రస్తావించలేదు. జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని.. తర్వాత విచారణ ఏమైందో తెలీదని అప్పట్లో ఈ తనిఖీల్లో పాల్గొన్న మిగతా అధికారులు వాంగ్మూలమిచ్చారు. శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్స్‌ను మూసేయించాలంటూ అప్పటి గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను తొలుత రజిని ఆదేశించారు. ఆయన నిరాకరించటంతో బెదిరించారు. ఆ తర్వాత జాషువాను ముందుపెట్టి విజిలెన్స్‌తో దాడులు చేయించారు. గోపికి రూ.2 కోట్లు డబ్బులిచ్చి.. రజినికి ఫోన్‌లో చెప్పారు ఎమ్మెల్యేతో సెటిల్ చేసుకోవాలని, ఆమె అడిగినంత డబ్బు ఇవ్వాలంటూ జాషువా.. స్టోన్‌క్రషర్ యాజమాన్యంపై పదేపదే ఒత్తిడి చేయటంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు రూ.2.20 కోట్లు చెల్లించేందుకు అంగీకరించారు. 2021 ఏప్రిల్ 4వ తేదీ రాత్రి రజిని మరిది గోపిని పురుషోత్తపట్నంలోని ఆయన నివాసంలో కలిసి రూ.2 కోట్లు ఇచ్చారు. డబ్బులిచ్చిన విషయం గోపి ఫోన్ నుంచే రజినికి చెప్పారు. రెండు రోజుల తర్వాత గుంటూరులోని జాషువా నివాసానికి వెళ్లి ఆయనకు రూ.10 లక్షలు, గోపి నివాసం సమీపానికి వెళ్లి ఆయనకు రూ.10 లక్షలు అందజేశారు.

# భారత్‌తో యుద్ధం..

### పాక్ ప్రజలు ఏమనుకుంటున్నారో మీరే చూడండి

**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని స్పష్టమైన ఆధారాలు లభ్యం కావడంతో భారత ప్రభుత్వం ఇప్పటికే పాక్ పై దౌత్య పరంగా యుద్ధం ప్రకటించింది.**

పహల్గామ్ దాడి వెనక పాక్ హస్తం ఉందని ఇంటెలిజెన్స్ నివేదికలు తేల్చి చెబుతున్నాయి. దాడిపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందించిన తీరు కూడా పహల్గామ్ అటాక్ వెనక దాయాది దేశం ఉందని తెలుస్తోంది. దీంతో భారత ప్రభుత్వం ఇప్పటికే పాక్ పై తీవ్ర ఆంక్షలు విధించింది. సింధు జలాల ఒప్పందం రద్దు, వీసా సేవలతో పాటు దౌత్య సంబంధాలను నిలిపివేస్తున్నామంటూ భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఇప్పటికే పలు సమస్యలతో సతమతమవుతోన్న పాక్ కు భారత ప్రభుత్వ ఆంక్షలు, నిబంధనలతో పాక్ కు మరిన్ని సమస్యలు తప్పవని నిపుణులు అంటున్నారు. మరోవైపు భారత్ -పాక్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరు దేశాలు ఢీ అంటే ఢీ అంటున్నాయి. అయితే ఒక వేళ యుద్ధమే జరిగితే పాక్ కు భారీగా నష్టం తప్పదంటున్నారు నిపుణులు. దీనిపై పాక్ ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. తమ బాధను సోషల్ మీడియా వేదికగా వెళ్లగక్కుతున్నారు. పాక్ ప్రజలు పోస్ట్ లు, మీమ్స్ తో తమ ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు. ముఖ్యంగా సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం పాకిస్తాన్ వ్యవసాయం, జలవిద్యుత్ పై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడనుంది. భారత ప్రభుత్వం నిర్ణయంతో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సింధు పరీవాహక ప్రాంతం నుంచి నీటి సరఫరా ఆగిపోతనుంది. సింధు నదిపై ఆధారపడే పాక్ లో 80 శాతం వ్యవసాయం జరగనుంది. అలాగే జలవిద్యుత్‌లో మూడవ వంతు సింధు నది నీటి నుంచే ఉత్పత్తి అవుతుంది. ఇక సింధు జలాల ఒప్పందం అమల్లోకి వస్తే పాకిస్తాన్‌లో, ముఖ్యంగా పంజాబ్, సింధ్‌లలో తీవ్రమైన నీటి సంక్షోభానికి దారితీస్తుందంటున్నారు. ఇది నీటిపారుదలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, భూగర్భజల క్షీణత, లవణీయత సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ప్రజలు తమ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా మీమ్స్, పోస్టు లు షేర్ చేస్తూ పాక్ సర్కారును ఎండగడుతున్నారు.

### ఉదయాన్నే ఇది తాగితే

## మధుమేహం పరార్..

బరువు తగ్గి, తీగలా నాజుగ్గా అవుతారు..!

**నేటి ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా కొంతమందిలో చిన్న వయస్సులోనే మధుమేహం సమస్య వస్తోంది. మధుమేహంతో బాధపడేవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రతి రోజు రక్తంలోని చక్కెర పరిమాణాలను నియంత్రించుకోవాల్సి ఉంటుంది. అయితే, వైద్య నిపుణుల సూచన మేరకు మధుమేహం ఉన్నవారు ప్రతి రోజు యాపిల్ సైడర్ వెనిగర్ తాగడం చాలా మంచిదని అంటున్నారు. దీంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం...**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో లభించే వివిధ రకాల పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు యాపిల్ సైడర్ వెనిగర్ తాగితే,



రక్తంలోని చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయి. అలాగే ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ యాపిల్ సైడర్ వెనిగర్ గోరువెచ్చని నీటిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌లో లభించే వివిధ రకాల పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు యాపిల్ సైడర్ వెనిగర్ తాగితే, రక్తంలోని చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయి. అలాగే ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ యాపిల్ సైడర్ వెనిగర్ గోరువెచ్చని నీటిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, %ాణూ% అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. కొన్ని అధ్యయనాలు గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, %ాణూ% అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. కొన్ని అధ్యయనాలు గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి. ఆపిల్ సైడర్ వెనిగర్ ఆపిల్ జ్యూస్ ఈస్ట్‌తో కలిపి పులియబెట్టి తయారు చేస్తారు. బరువు తగ్గడం నుంచి చర్మం, జుట్టు సంరక్షణ దాకా ఆపిల్ సైడర్ వెనిగర్ ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయి. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చళ్లు, మెరినేడ్స్ లాంటి వాటిల్లో కూడా విరివిగా వాడతారు. ఆపిల్ సైడర్ వెనిగర్(%ూజఎ%) ఆపిల్ జ్యూస్ ఈస్ట్‌తో కలిపి పులియబెట్టి తయారు చేస్తారు. బరువు తగ్గడం నుంచి చర్మం, జుట్టు సంరక్షణ దాకా ఆపిల్ సైడర్ వెనిగర్ ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయి. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చళ్లు, మెరినేడ్స్ లాంటి వాటిల్లో కూడా విరివిగా వాడతారు. యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల కొన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. దీనివల్ల కొందరిలో సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలుగుతాయి. తరచూ యాపిల్ సైడర్ వెనిగర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయిలు తగ్గుతాయి. అలసట, మూత్రపిండాల సమస్యలు, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయట. యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల కొన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. దీనివల్ల కొందరిలో సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలుగుతాయి. తరచూ యాపిల్ సైడర్ వెనిగర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయిలు తగ్గుతాయి. అలసట, మూత్రపిండాల సమస్యలు, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయట. యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయిలను పెంచుతుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెరిగేలా చేస్తాయి. ఇది క్రమంగా దంత క్షయానికి దారితీస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని మరింత సున్నితంగా చేస్తుంది. దీనివల్ల చర్మం సెన్సిటివ్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయిలను పెంచుతుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెరిగేలా చేస్తాయి. ఇది క్రమంగా దంత క్షయానికి దారితీస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని మరింత సున్నితంగా చేస్తుంది. దీనివల్ల చర్మం సెన్సిటివ్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

### పైన పటారం లోన లొటారం అన్న చందంగా దర్శనమిస్తున్న

# ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం

**ప్రకాశం భవనం కలెక్టర్ కార్యాలయం ముందు భాగం అంతాయు పైపై మెరుగులతో భవనం దర్శనమిస్తుంది.**

**ఎప్పుడూ రద్దీగా ఉండే కలెక్టర్ వారి కార్యాలయం లో డీఎంహెచ్వో కార్యాలయం వద్ద మాత్రం పరిస్థితి అతి భయానకంగా మారింది**










**ఒంగోలు పల్లె సాక్షి న్యూస్ 26 ఏప్రిల్ 2025** ఏ సమయంలో ఎప్పుడు స్లాబు పెచ్చులు తలపై పడి గాయాలపాలు అవుతుందో అని తెలియని పరిస్థితి నెలకొంది నిత్యం అటు ప్రజలు ఇటు ఉద్యోగస్తులు ఈ కార్యాలయానికి ఏదో ఒక పని మీద వస్తూనే ఉంటారు అయితే క్షేత్ర స్థాయి అధికారులకి మాత్రం బహుశా ఇది కనిపించలేదేమో ఉన్నత స్థాయి అధికారులకు. ఇటు ప్రజలు ప్రాణాలను అరచేతుల లో పట్టుకొని ఊపిరి సైతం బిగబట్టి డిఎంహెచ్ఓ కార్యాలయానికి రావాల్సిన పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుంది. అటు ప్రజలు మాత్రం మా పరిస్థితే ఈ విధంగా ఉన్నది మరి ఇక్కడ విధులు నిర్వహించే ఉద్యోగస్తులకు మాత్రం వాహనాలు నడిపేటప్పుడే కాకుండా ఇటుగా ఈ కార్యాలయంనకు వచ్చే సమయం లో తలకి హెల్మెట్ ధరించి విధులు నిర్వహించుకుంటూ వారి వారి ప్రాణాలను కాపాడుకోవాల్సిన పరిస్థితి అని అక్కడ విధుల నిర్వహించే ఉద్యోగస్తులతో ప్రజలు గుసగుసలాడు తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు దీనిపై దృష్టి సారించి త్వరతగతిన మరమ్మత్తులు చేపించి అటు కార్యాలయానికి వచ్చే ప్రజలను ఇటు ఉద్యోగస్తులను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని భావిస్తున్న ప్రజలు.

### హజరత్ సయ్యద్ గఫార్ వలి సాహేబ్ ఉరుసు సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ దర్గాను సందర్శించి

# చాదర్ సమర్పించారు









**నంద్యాల జిల్లా పల్లె సాక్షి న్యూస్ 26 ఏప్రిల్ 2025** నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్ స్టాండ్ వద్ద గల ప్రముఖ దర్గాలో ఉరుసు సందర్భంగా తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ భక్తిశ్రద్ధలతో దర్గాను సందర్శించి, చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా భక్తుల కొరకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, దర్గా నిర్వాహకులు షేక్ జియా, మహబూబ్ భాష, టీడీపీ నాయకులు బుగ్గారాముడు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి చట్టంపై రైతులకు...

# అవగాహన సదస్సు

**భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత,భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మిర్యాలగూడటౌన్ ఏప్రిల్ 25: (పల్లె సాక్షి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని అడవిదేవులపల్లి, దామరచర్ల,మిర్యాలగూడ, వేములపల్లి మండలాలలో నిర్వహించిన




భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్లు,వాటి వివరాలను రైతులకు వివరించారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ధరణి స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పి, కేవలం ఏడాది కాలంలోనే భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలోని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణి వ్యవస్థ వల్ల ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు. రైతులకు న్యాయం జరగలేదన్నారు. ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని,ఇప్పుడు భూభారతితో అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత–ప్రజారోగ్యానికి తొలిమెట్టు

**తిరుపతి ఏప్రిల్ 24 (పల్లె సాక్షి ప్రతినిధి):** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ %ఎ%. బాలకృష్ణ నాయక్ గారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుంది. మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఈ దోమల లార్వా వృద్ధి చెందుతుంది. మలేరియా జ్వరానికి మూలం 'ప్లాస్మోడియం' అనే పరాన్నజీవి. ఇది దోమలతో ముఖ్యంగా ఆడ అనాఫిలస్ దోమల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తిస్తుంది. దోమలు తమ గుడ్లను రక్తంలో వృద్ధి చేసుకోవటానికి మనుషులను కుడుతుంటాయి. అప్పటికే మలేరియాతో బాధపడుతున్న వ్యక్తిని దోమ కుడితే దానికీ పరాన్న జీవి సోకుతుంది. ఆ దోమ మరొకరిని కుట్టినప్పుడు లాలాజలం ద్వారా వ్యక్తి రక్తంలోకి పరాన్నజీవి ప్రవేశిస్తుంది. ఇది కాలేయంలోకి చేరుకొని పరిపక్వమై, వృద్ధిచెందుతుంది. కాలేయ కణాలను ఇన్‌ఫెక్షన్‌కు గురిచేస్తుంది. ఆ కణాలు విచ్ఛిన్నం కావటం వల్ల పరాన్న జీవులు రక్తంలోకి, తర్వాత ఎర్ర కణాలకు చేరుకుని ఇన్ఫెక్షన్‌ను కలుగ చేస్తాయి. మలేరియా కారక పరాన్న జీవిలో ఫాల్సిఫారమ్, వైవాక్స్, ఒవేల్, మలేరియా అనే ముఖ్య రకాలున్నాయి. రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు ఏడాది పొడవునా దోమల నియంత్రణ చర్యలు తీసుకుంటున్నాం. గతంతో పోలిస్తే మలేరియా కేసులు ఏటేటా తగ్గుముఖం పడుతుండటం ఎంతో స్వాగతించాల్సిన విషయం. దోమలు కుట్టకుండా చూసుకోవటం–దోమ తెరలు వాడటం, ఇంటి పరిసరాల్లో దోమల నియంత్రణ మందులు వాడటం – కొబ్బరి చిప్పలు, పాతటైర్లు వంటివి లేకుండా చూసుకోవాలి.– కూలర్లలో నీరు లేకుండా చూసుకోవాలి. మలేరియా లక్షణాలైన చలి, వణుకుతో కూడిన జ్వరం–తలనొప్పి, ఒంటినొప్పులుపరీక్షలు ర్యాపిడ్ డయాగ్నొస్టిక్ టెస్ట్ (ఆర్‌డిటి) ప్యారాసైట్ ఎఫ్, వి ద్వారా ఫాల్సిఫారమ్, వైవాక్స్ రకం మలేరియాను నిర్ధారించొచ్చు. రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో...




జాతీయ కీటక జనిత వ్యాధి నిరోధక కార్యక్రమం (ఎన్‌విబిడిసిపి)లో భాగంగా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, జపనీస్ ఎన్సెఫలైటిస్, ఫైలేరియాకు సంబంధించిన కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం, ఎన్‌హెచ్‌ఎం సహకారంతో నిర్వహిస్తోంది. మలేరియా, ఇతర వ్యాధికారక దోమలతో కలిగే వ్యాధులకు ప్రాథమిక నిర్ధారణ, పూర్తి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సమగ్ర దోమ నియంత్రణ చర్యలు (ఎల్‌ఎల్‌ఐఎన్‌ఎస్)లో భాగంగా పురుగుమందుల స్ప్రే (ఐఆర్‌ఎస్)లను ప్రతిరోజూ విద్యా శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖల సమన్వయంతో సంయుక్తంగా నిర్వహిస్తున్నాం. 2025 లో జనవరి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదు. ప్రత్యేక కార్యక్రమాలు వెక్టర్ కంట్రోల్ అండ్ హైజీన్ యాప్ ప్రవేశపెట్టి వ్యాధి కారక, దోమల నియంత్రణ చర్యలపై డిజిటల్ ప్లాట్‌ఫాంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అమలు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఒలు సమీక్షా సమావేశాలు నిర్వహించి వ్యాధుల నియంత్రణపై చర్యలు తీసుకుంటున్నారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు స్వచ్ఛత, వ్యక్తిగత రక్షణ చర్యలుపై అవగాహన కల్పిస్తున్నాం. 2027 నాటికి జిల్లాల్లో మలేరియాను పూర్తిగా నిర్మూలించటమే లక్ష్యంగా కృషి జరుగుతోంది. 1000జనాభాకు ఒక కేసు కన్నా తక్కువగా ఉండడం. ఎబిఇఆర్ వార్షిక రక్త పరీక్షా నిష్పత్తి 10 శాతానికిపైగా ఉండచం, ఎంబిఇఆర్ నెలవారీ రక్త స్మియర్ పరీక్షా నిష్పత్తి 1 శాతానికిపైగా ఉండేలా చూడటం. ఎపిఐ (వార్షిక పరాన్న జీవి ప్రబలత్వం 0.50 కన్నా తక్కువగా తగ్గించడం. స్థానికంగా జన్మించిన మలేరియా కేసులను పూర్తిగా నిరోధించటం. అధిక మలేరియా ప్రబలమైన ప్రాంతాల్లో ఎల్‌ఎల్‌ఐఎన్‌ఎస్ దీర్ఘకాలం ప్రభావం చూపించే పురుగుమందు గల దోమతెర ద్వారా ప్రమాదంలో ఉన్న జనాభాకు పూర్తి రక్షణ కల్పించడం. మలేరియాకు తక్షణ నిర్ధారణ పూర్తి చికిత్స అందించటం. మలేరియా నియంత్రణఇండోర్ రెసిడ్యూయల్ స్ప్రే పరిధి జనాభాలో గృహాల్లో 85 శాతం లేదా అంతకంటే ఎక్కువస్థాయికి చేరుకోవడం, నిఘా నివేదికల పర్యవేక్షణ వారానికి నెలకు ఒకసారి సమీక్షలు నిర్వహించటం, సమాజ భాగస్వామ్యంతో ఐఇసి బిసిసి కార్యకలాపాలను బలోపేతం చేయడం ద్వారా కీటకజనిత వ్యాధులను నివారించడం జరుగుతుందని జిల్లా మలేరియా అధికారి శ్రీ %+.ఖ%. రూప్ కుమార్ తెలిపినారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి మెడికల్ కాలేజీ సర్కిల్ వరకు స్లోగన్స్ మరియు బ్యానర్స్ తో వెళ్లి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావ్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, బాబు నెహ్రూ రెడ్డి హెచ్ ఇఓ,పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు,సబ్ యూనిట్ అధికారులు,పట్టణ ఆరోగ్య కేంద్రాల %ూచీవీ% లు ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మునిసిపల్ చైర్మన్ ఎన్నికను

# ప్రశాంతంగా నిర్వహించాలి

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి, ఏప్రిల్ 25,**

ఏప్రిల్ 28 న కుప్పం లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించబోవు కుప్పం మునిసిపల్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని చర్యలు చేసుకున్నట్లు కుప్పం ఆర్డీవో శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల కేంద్రం లో శాంతి మరియు ప్రశాంతతను కాపాడటానికి కుప్పం పోలీసుశాఖకు, కుప్పం తాసిల్దార్ కు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తగిన ఉత్తర్వులు జారీ చేసి నట్లు ఆర్డిఓ ఒక ప్రకటనలోశుక్రవారం తెలిపారు.

### ఆర్థిక సహాయం అందించిన

# టిడిపి నాయకులు

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి, ఏప్రిల్ 25,** కుప్పం మండలం చందం పంచాయతీ కి చెందిన పెరిమాలప్ప కుమారుడు పెయింటర్ మురుగేష్ ప్రమాదవశాత్తు మరణించడం



జరిగింది .వారి కుటుంబానికి భరోసా ఇస్తూ ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కంచర శ్రీకాంత్ గారు.. ఆర్టీసి ఉపఅధ్యక్షులు శ్రీ పిఎస్ మునిరత్నం గారు.. రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రెటరీ డాక్టర్ సురేష్ బాబు గారు మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ గారు మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ గారు మాజీ సర్పంచ్ గోపీనాథ్ గారు విస్తరణ విభాగం సభ్యులు కన్నన్ గారు మరియు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

### పి ఈ యస్ వైద్య కళాశాలలో ఉత్సాహభరిత ఫైనల్‌తో

# ముగిసిన పదమూడవ డాక్టర్స్ ప్రీమియం లీగ్

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి, ఏప్రిల్ 25,** పి ఈ యస్ వైద్య కళాశాల ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ (డి పి యల్) %–% 13వ ఎడిషన్, ఉల్లాసంగా, ఉత్సాహంగా శుక్రవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో తరుణ్'స్ లెజెండ్స్ జట్టు, పురుషోత్తమ్'స్ పాంథర్స్ పై అద్భుత విజయం సాధించి 13వ ఎడిషన్ డీపిఎల్ ట్రోఫీని గెలుచుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఫైనల్‌ను చూసేందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లకు ఉత్సాహాన్నిచ్చారు. ఈ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రదర్శనల ఆధారంగా క్రింది విభాగాల్లో ప్రత్యేక బహుమతులు ప్రకటించబడ్డాయి: బెస్ట్ బ్యాట్స్‌మన్ ఆఫ్ ది టోర్నమెంట్ %–% డా. కల్యాణ్ బెస్ట్ బౌలర్ ఆఫ్ ది టోర్నమెంట్ %–% డా. సాయికుమార్ బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది టోర్నమెంట్ %–% డా. సాయి తరుణ్ ముగింపు సభలో డీన్ మరియు ప్రిన్సిపాల్ డా. హెచ్. ఆర్. కృష్ణ రావు గారు, టోర్నీ విజేతలకు ట్రోఫీలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి క్రీడా కార్యకలాపాలు విద్యార్థులలో ఐక్యతను, ఆరోగ్యవంతమైన పోటీభావాన్ని, మానసిక శ్రేష్ఠతను పెంపొందిస్తాయి," అని చెప్పారు. డా. శశి భూషణ్, డా. కల్యాణ్, డా. భరత్, డా. సంతోష్ గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్, పి ఈ యస్ ఐ యం యస్ ఆర్ లో క్రీడా సంస్కృతికి ఒక కొత్త మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### రైతుల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి

# చంద్రబాబు నాయుడు ధ్యేయం

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి, ఏప్రిల్ 25,** రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి యస్ మునిరత్నం లు అన్నారు. శుక్రవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయసమావేశపు హాలులో కుప్పం మండల పరిధిలోని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి యస్ మునిరత్నం లు వ్యవసాయ శాఖ అధికారులతో కలసి అందించారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు తెలిపారు






ఈ కార్యక్రమంలో కుప్పం మండల పరిధిలోని రైతులు, కుప్పం మండల టిడిపి రూరల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ,వ్యవసాయ శాఖ అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ముష్కరులారా ఖబడ్దార్..!

**- పాక్ ఉగ్రవాద చర్యలకు మూల్యం తప్పదు**

**- హిందూ బంధువుల ఐక్యత ఆవశ్యం**

**- ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు ఘన నివాళి**

**తిరుపతి,ఏప్రిల్ 25: (పల్లె సాక్షి ప్రతినిధి)** కాశ్మీర్ లో జరిగిన పాక్ ఉగ్రవాద ముస్లిం ముష్కరుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఘన నివాళి అర్పించింది. ముస్లిం ఉగ్రవాద కిరాతకులు అతి దారుణంగా హిందూ బంధువులను ఏరి కోరి చంపడం అతి దారుణమని, ఇందుకు పాక్ మూల్యం చెల్లించక తప్పదని ఆర్ హెచ్ వి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుకుమార్ రాజు, మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల,జిల్లా అధ్యక్షులు సుందర కుమార్ రాజు, ఉపాధ్యక్షులు సిరిగిరి శంకర్ రాజు, హేమంత్ రాజు, మాధవ రాజు తదితరులు హెచ్చరించారు. రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లోని ఆర్ హెచ్ వి ఎస్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పాక్ ముష్కరుల చేతిలో ప్రాణాలు



కోల్పోయిన హిందూ బంధువులకు అశ్రు నివాళులు అర్పించారు. ప్రస్తుతం హిందువుల ఐక్యత ఆవశ్యకతను, అవసరాన్ని వివరిస్తూ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించారు. పహల్ గాం లో జరిగిన పాకు ఉగ్రవాద చర్య అతి కిరాతకమైనదని, మానవ మాత్రులు క్షమించరాదని, పర్యాటకుల గుర్తింపు కార్డులు చూసి హిందువులని నిర్ధారించుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్న ముస్లిం ముష్కరులకు తగిన గుణపాఠం తప్పదని ఆర్ హెచ్ వి ఎస్ ప్రతినిధులు ఉద్ఘాటించారు. భారతదేశంలో మోడీ, యోగి ద్వయంతో పాక్ తోక ముడువక తప్పదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు భారతదేశంలో పునరావృతం కాకూడదని భగవంతుని ప్రార్థిస్తూ మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ప్రతినిధులు మాధవ రాజు, హేమంత్ రాజు, వెంకటేశ్వర్లు రాజు, లోక్ సింగ్ షణ్ముగం, సాల్వ వెంకట మునిరాజు,భరత్,భాస్కర్ రాజు, ఎల్ఐసి శ్రీనివాసులు, చిన్నప్ప రాజు, నీరజ, పద్మజ, సాయి, భార్గవి, మనోహర్ యాదవ్,గురు ప్రసాద్, వాణి తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వం మరచి దళితుల భూమిలో

# మట్టి అక్రమ త్రవ్వకాలు

### మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు

**గూడూరు,ఏప్రిల్25(పల్లె సాక్షి ప్రతినిధి)** బాలాయపల్లి మండలం లోని మన్నూరు గ్రామం లో అధికార పార్టీకి చెందిన ఓ చోటా నేత మానవత్వం మరచి దళితుల భూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. దళితుడైనా భూ యజమాని చనిపోయి 10 రోజులు గడవక ముందే మట్టి అక్రమ తవ్వకాలకు తెర లేపారు. ఈ విషయం పై అధికా రులకు మొరపెట్టుకున్నా పట్టించునే వారు కరువయ్యారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన్నూరు గ్రామం లోని సర్వే నెంబర్ 6 లో గతం లో ప్రభుత్వం 62 మందికి లీజు పట్టాలు మంజూరు చేసింది. అప్పటి నుండి దళితులు మెట్ట పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. అదే భూమిలో వప్పుతోట్టి రవీంద్రయ్య కు 2 ఎకరాలు లీజు పట్టా కలదు. ఇదే భూమి లో ఇటీవల అక్రమంగా మట్టి తవ్వకాలు సాగించేందుకు ప్రయత్నించగా రవీంద్రయ్య తో పాటు దళితులు అందరూ ఏకమై అడ్డుకున్నారు. అప్పటికే సాగుకు పనికి రానివిధంగా అక్రమార్కులు గుంతల మయం చేసేశారు. దీంతో వివాదం నెలకొని పోలీసులు రంగప్రవేశం చేసి తవ్వకాలను అడ్డుకున్నారు. గత వారం క్రితం ఈ భూమిలో మట్టి అక్రమ తవ్వకాలు సాగించారు. అదేచోట శుక్రవారం యాదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. భూమి కి సంబందించిన వ్యక్తి మృతి తొ ఆకుటుంబం పుట్టెడు శోకంలో ఉండగా ఆ చోటా నేత పదే పదే అదే భూమిలో మట్టి తవ్వకాలు సాగిస్తున్న తీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతధికారులు స్పందించి దళితుల సాగు భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకుని న్యాయం చేయాలనీ కోరుతున్నారు.




PROCEEDINGS OF THE MANDAL REVENUE OFFICER, BALAYAPALLI

Sub: LEASES - Land - Balayapalli Mandal - Grant of Eksal lease for Fasli 1401 - ORDERS - ISSUED.

The land specified in the schedule is hereby granted for temporary occupation for Fasli 1401 subject to the conditions mentioned below:

The land should be used for cultivation of food crops only and it should not be used for the purpose of other than that for which it is granted.

The land should not be alienated to others. The lease amounts at the rates fixed and the other taxes etc., should be paid to the Government.

The assignees shall not raise any permanent structures on these lands and if the permanent structures are so raised despite the ban shall not be eligible for any compensation for project requirements later.

The above grant is liable for cancellation at any time as and when the Government desire and in the event of such cancellation of the grant no compensation for any loss caused by the cancellation will be paid.

SCHEDULE

MANDAL : BALAYAPALLI VILLAGE :

| S.No. | Extent | Classification | Name of the LESSEE |
| --- | --- | --- | --- |

MANDAL REVENUE OFFICER BALAYAPALLI

Copy to the Village Assistant.
Copy to the Mandal Revenue Inspector, Balayapalli.

## ప్రవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# కొవ్వొత్తులతో ర్యాలీ..

**తిరుపతి, ఏప్రిల్ 25 : (పల్లె సాక్షి ప్రతినిధి):** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని నిరసిస్తూ శుక్రవారం తిరుపతి ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కొవ్వొత్తులతో మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ర్యాలీ నిర్వహించారు. గాయ పడిన పర్యాటకులు త్వరగా కోలుకోవాలని ఆ దైవదైవుడు వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ కన్వీనర్ బొడుగు మునిరాజా యాదవ్, అధ్యక్షులు రూపేష్ తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నగరంలోని పలు వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ కార్యదర్శి భాష కోశాధికారి మల్లి, హరి, రాము, కమలాకరరావు, సుబ్రహ్మణ్యం, దేవా, ట్రావెల్స్ యజమానులు, వర్కర్లు పాల్గొన్నారు.




## బండి రామకృష్ణారెడ్డి

# అంత్యక్రియలు పూర్తి

**వెదురుకుప్పం ఏప్రిల్ 25 ( పల్లె సాక్షి ప్రతినిధి):** పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య బండి రామకృష్ణారెడ్డి అంత్యక్రియలు హైదరాబాద్ తార్నాక లోని చంద్రమతి ఆర్యన్ స్మశాన వాటికలో పూర్తయ్యాయి. అంతకుముందు తార్నాక లోని గాయత్రి టవర్స్ లో రామకృష్ణారెడ్డి భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. హైదరాబాద్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ జి నరేష్ రెడ్డి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్లు ఆచార్య ఎన్ భక్తవత్సల రెడ్డి ఆచార్య వి. సత్తిరెడ్డి, విశ్రాంత ఆచార్యులు డా.చెన్నకేశవ రెడ్డి, డా. రమేష్, డా. మునిరత్నం నాయుడు, డా. నామిని సుధాకర్ నాయుడు, డా.పగడాల చంద్రశేఖర్,డా. పి ఉషా రాణి, డా.గాబ్రియేల్, డా.నాగరాజ శెట్టి, డాక్టర్ ఎం వి రమణ, డా. సుశీల్, డాక్టర్ ప్రభాకర్ కిలారి,సుమతి, డాక్టర్ రెడ్డన్న తదితరులు నివాళులర్పించారు. బెంగళూరు నుండి వచ్చిన ఐబీఎం మేనేజర్ బండి ఆనంద రెడ్డి, నగిరిమడుగు చంద్రశేఖర్ రెడ్డి, వసుంధర తిరుపతి నుండి వచ్చిన అధ్యాపకులు డాక్టర్ టి రాజశేఖర్ రెడ్డి, బండి అరుణ, బి.ఆనంద్ రెడ్డి, బి ఈశ్వర్ రెడ్డి, నల్లపరెడ్డి రామకృష్ణా రెడ్డి, ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి బి.సుధాకర్ రెడ్డి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు ఉమామహేశ్వర రావు, యోగి వేమన విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎన్.ఈశ్వర రెడ్డి, బూదాటి రామ తులసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రామకృష్ణా రెడ్డి కుమార్తె బండి పద్మిని చితికి నిప్పు అంటించారు.పలువురు అధ్యాపకులు, పరిశోధకులు బండి రామకృష్ణారెడ్డి గిరిజన భాషలకు చేసిన సేవలను కొనియాడారు.



## ఇంజనీర్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి, ఏప్రిల్ 25,** కుప్పం పురపాలక సంఘము పరిధిలో జీవోఎంఎస్ నెంబర్ 20 తేదీ 04.02.2025 ని అనుసరించి ప్రజలకు సులభతరముగా స్వీయ ధృవీకరణ అంగీకార పత్రం సమర్పించి, భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయుట కొరకు లైసెన్సు గాను ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు కుప్పం పురపాలక సంఘకార్యాలయమునకు కొత్తగా ఇంజనీర్ గా లైసెన్సు పొందుటకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కుప్పం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలలో కోరడమైనది. సివిల్ విభాగంలో ఐటీఐ, డిప్లొమా, బీటెక్ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొ న్నారు. మరిన్ని వివరాలకు కుప్పం మునిసిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.



## ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఆధ్వర్యంలో

# జనసేన మానవ హారం..







**తిరుపతి ఏప్రిల్ 25 ( పల్లె సాక్షి ప్రతినిధి):** జమ్మూ కాశ్మీర్, పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు 3 రోజుల సంతాప దినాలలో భాగంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నాలుగు కాళ్ల మండపం సర్కిల్ వద్ద శాంతయూత మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరి ప్రసాద్ గారు, నగర అధ్యక్షులు రాజారెడ్డి గారు మరియు కార్పొరేటర్లు, జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ కు ఘన సన్మానం

### హేమంత్ కు ఘనంగా వీడ్కోలు పలికిన ఆర్సీపురం పోలీసులు

**రామచంద్రపురం, ఏప్రిల్ : 25, ( పల్లె సాక్షి ప్రత్యేక ప్రతినిధి )** రామచంద్రపురం మండల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వర్తించిన ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ కు శుక్రవారం ఆర్ సి పురం మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది ఘనం గా సన్మానించారు. ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ శిక్షణ నిమిత్తం ఆర్ సి పురంలో రెండు నెలల పాటు సిబ్బంది కోఆర్డినేషన్తో సమర్థవం తంగా విధులు నిర్వహించారు. మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణే లక్ష్యంగా పని చేయడంతో పలువురు ఆయన సేవలను ప్రశంసించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో శిక్షణ పూర్తి చేసుకుని విధులు నుండి రిలీవ్ అవుతున్న సందర్భంగా పోలీస్ సిబ్బంది వందన సమర్పణ చేశారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. చివరగా దృశ్యాలువతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీంద్రనాథ్, ఏఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మదన్మోహన్, త్యాగరాజు, సురేష్, రాజశేఖర్, యోబు, మహేష్, వెంకటేష్, దివ్య, సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ సురేష్, ఆకా గుర్రప్ప , తంజావూరు నాగూర్ శెట్టి, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





## ఎర్రచందనం స్మగ్లర్ల ను అరెస్ట్ చేసిన

# అర్ఎస్ఏఎస్టీఎఫ్

### వీరబల్లి అటవీ ప్రాంతంలో 8 మంది స్మగ్లర్లు అరెస్టు

### 12 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం

**అన్నమయ్య జిల్లా, వీరబల్లి : 24, ( పల్లె సాక్షి : జిల్లా ప్రతినిధి )** అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ పరిధిలో 8మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 12 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక మోటారు సైకిల్ ను శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశత్వం లో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ విశ్వనాథ్ టీమ్ స్థానిక ఎఫ్బీఓ అనిల్ కుమార్ తో కలసి గురువారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం క్వారీ పాయింట్ వద్ద కొంతమంది వ్యక్తులు, ఒక మోటారు సైకిల్ తో కనిపించారు. వారిని పోలీసులు సమీపించే సరికి వాళ్ళు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. చుట్టుపక్కల వెతకగా సమీపంలోని 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టిబడిన వారిని తమిళనాడుకు చెందినవారు గా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా వారిని డీఎస్పీలు శ్రీ శ్రీనివాసులు రెడ్డి, శ్రీ షరీఫ్ లు విచారించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి చేసిన

# ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్


**తిరుపతి , ఏప్రిల్ : 24, ( పల్లె సాక్షి, సిటీ ప్రతినిధి )** తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నేడు తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన కార్యాలయంలో శుక్రవారం అందించారు. నెహ్రూవీధికి చెందిన అక్కన్నగారి రమేష్ బాబుకు రెండు లక్షలా డెబ్బయ్ మూడు వేల ఎనిమిది వందల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు. అలాగే చెన్నారెడ్డి కాలనీకి చెందిన జహిరున్ కు డెబ్బయ్ ఐదు వేల తొమ్మిది వందలా నలభై రెండు రూపాయల చెక్కును ఆయన పంపిణీ చేశారు. కాగా బైరాగిపట్టెడకు చెందిన సాయి శివకు నలభై వేల రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కును ఎమ్మెల్యే అతనికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు మహేష్ యాదవ్,రాజా రెడ్డి, జీవకోన సుధాకర్, బాబ్జి, రాజేష్ ఆచ్చారి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ బీసీలకు గనులు కేటాయించాలి

### కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్

**గూడూరు,ఏప్రిల్25(పల్లె సాక్షి ప్రతినిధి)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న గనులను సామాజిక న్యాయం పాటించి ఎస్సీ ఎస్టీ బీసీలకు కేటాయించాలని కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ డిమాండ్ చేశారు.శుక్రవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆ ఇద్దరికే కేటాయిస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం పాటించకుండా పక్షపాత ధోరణతో వ్యవహరిస్తూ పేదలను పేదరికంలోనే ఉండే విధంగా అణిచివేత ధోరణతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు ఆర్థికంగా పైకి రావాలంటే ఎలా? వాళ్ళను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గూడూర్ డివిజన్లో చిల్లకూరు, గూడూరు వెంకటగిరి, సైదాపురం మండలాల్లో వందల కొలది ఎకరాల్లో క్వార్ట్జ్, సిలికా, ఇసుక గనులు ఉన్నాయని వాటిని రాష్ట్రంలో అధికారంలో ఉండే పార్టీ నాయకులకు, పెట్టుబడిదారులకు మాత్రమే కేటాయిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తూ నిరుద్యోగ యువత ఎస్సీ ఎస్టీ ఓబీసీలను రాజకీయ నాయకులు ఓట్ల కోసమే వాడుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా గూడూరు సబ్ కలెక్టరేట్ మీనా వెంటనే స్పందించి ఇసుక, క్వార్ట్జ్ గనులను ఎస్సీ, ఎస్టీ ఓబీసీ నిరుద్యోగ యువతకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో అనేక మంది ఎమ్మెల్యేలు సామాజిక న్యాయం గురించి చాలా మంది అసెంబ్లీలో మాట్లాడటం మంచి విషయమేనని అదేవిధంగా ఇసుక, క్వార్ట్జ్ గనులు కూడా సామాజిక న్యాయం పాటించేలా ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు మంజూరు చేసేలా అసెంబ్లీలో ఎమ్మెల్యేలు కృషి చేయాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 46 ప్రకారం సామాజిక న్యాయం పాటించి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో త్వరలో 450 గనులు ఇవ్వబోతున్నారని వాటిలో సామాజిక న్యాయం ప్రకారం కేటాయించాలన్నారు. సిలికాన్ ఇసుక, క్వార్జ్ గనులే కాదు, బంగారు గనులు కూడా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, వెంకటయ్య, చందనమూడి శివ, పెంచులయ్య, దయాకర్, పూల చంద్రశేఖర్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

## ఆర్‌టీ.సి. ఎంప్లాయిస్ రీజనల్ సెక్రటరీగా...

# కుంచపు శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక

**పుట్టపర్తి** : ఏప్రిల్ 25న ధర్మవరంలో జరిగిన ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో పుట్టపర్తి డిపోలో కండక్టర్ గా పని చేయుచున్న కుంచపు శ్రీనివాసులను రీజనల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతనంగా ఎన్నికైన రీజినల్ సెక్రటరీకుంచపు శ్రీనివాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నిక సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రీజనల్ పరిధిలోని ఉద్యోగ కార్మిక సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల సాధనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.





## వ్యక్తిపై కత్తితో దాడి చేసి

# గాయపరచిన వ్యక్తి అరెస్ట్

**బద్వేల్, ఏప్రిల్ : 25: పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు పట్టణంలో గత బుధవారం రాత్రి నెల్లూరు రోడ్డులోని భారత్ పెట్రోలు బంక్ వద్ద ఓ వ్యక్తి పై గగ్గుటూరు సయ్యద్ దస్తగిరి



అనే ముద్దాయి కత్తి తోదాడిచేసారు. అందులో బాగంగా ముద్దాయి ని అరెస్ట్ చేసినట్లు అర్బన్ సి ఐ ఎం రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సి ఐ మాట్లాడుతూ మైదుకూరు డివిస్పీ %+%.రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో, బద్వేల్ అర్బన్ సి ఐ రాజ గోపాల్ ఆధ్వర్యంలో అర్బన్ %వా× వీ%. సత్యనారాయణ మరియు సిబ్బంది తో కలసి 23.03.2025 వ తేదీ బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్ లోని భారత్ పెట్రోల్ బంకు వద్ద కత్తి తో దాడి చేసి గాయాలు జేసిన కడప నగరం రామాంజనేయ పురం, సుందరయ్య కాలనీ కి చెందిన గగ్గుటూరు సయ్యద్ దస్తగిరి. అను వ్యక్తిని శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసి కోర్టు నందు హాజరపరచగా ముద్దాయికి 14 రోజులు రిమాండ్ నిమిత్తం కడప సెంటర్ జైల్ కు పంపడం జరిగిందని సి ఐ తెలిపారు.

## బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో

# వరల్డ్ మలేరియా డే నిర్వహణ

**అనంతపురం** : బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం వరల్డ్ మలేరియా డే సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించేందుకు విశిష్ట కార్యక్రమాలు నిర్వహించా రు. విద్యార్థులు గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వ హించి, మలేరియా లక్షణా లు, వ్యాప్తి విధానం, నివారణ చర్యలపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. అనంతరం కాలేజ్ ఆవరణలో విద్యార్థులు పవరపాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మలేరియాపై విజ్ఞానాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం ప్రజారోగ్యంలో విద్యార్థుల పాత్రను స్పష్టంగా వెల్లడించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాలేజ్ చైర్మన్ పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ, "విద్యార్థులు చూపిన సేవా భావం అభినందనీయం. వారు తీసుకున్న సామాజిక బాధ్యత ఇతరులకు ప్రేరణ కలిగించేలా ఉంది," అని ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. శ్రీధర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. వెంకటనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్, అధ్యాపకులు రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్ నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచే దిశగా ఒక మైలురాయిగా నిలిచింది.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే దగ్గుపాటి


# ప్రత్యేక చొరవ చూపుతున్నారు

**ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీకి వెంటనే పరిష్కారం ఉంటుంది**

**అర్బన్ టిడిపి కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ లో టీడీపీ నాయకులు**

**ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం**

**అనంతపురం:** ప్రజా సమస్యల పరిష్కారాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు, నియో జక వర్గ



టీడీపీ నాయకులు పాల్గొన్నారు. నగరంలో వివిధ కాలనీలకు సంబంధించిన ప్రజలు తమ సమస్యల్ని చెప్పుకొన్నారు. ప్రజల సమస్యలు ఓపిగ్గా విని అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అన్నారు. ఇంకా పరిష్కారం కానీ వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా నిత్యం ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తున్నారని మరికొన్నింటికీ అవసరమైన నిధులు తీసుకొచ్చి పనులు చేపడుతున్నారన్నారు. ప్రజలకు జవాబుదారీగా పని చేసే ప్రభుత్వం ఇప్పుడు ఉందని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, అధికార భాషా సంఘం మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, పోతుల నరసింహులు, కడియాల కొండన్న, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, వెంకటేశ్వర రెడ్డి, వడ్డే హరి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.యం, బాషా, ఎస్టీ ఎల్ నగర అధ్యక్షుడు మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**డీలర్లకు బఫర్ అంటూ కోతలు పెట్టొద్దు**

**డీలర్లకు కచ్చితమైన తూకంతో పూర్తి కోటా బియ్యం ఇవ్వాలని ఆదేశం**

**చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**రెవెన్యూ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశం**

**చెన్నేకొత్తపల్లి** చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ స్టేజ్-2, ఎంఎల్ఎస్ పాయింట్ (బియ్యం గోదాం)ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆమె గోదాం వద్దకు వెళ్లి బియ్యం స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. గత నెలలో డీలర్లకు ఎంత బియ్యం సరఫరా చేశారన్నది రికార్డులు చూశారు. అలాగే బియ్యం బస్తాల తూకాల్ని కూడా పరిశీలించారు. డీలర్లకు ప్రతి నెల బఫర్ అంటూ కోతలు విధిస్తున్నారన్న ఫిర్యాదులపై ఆమె అధికారులనడిగి ఆరా తీశారు. గత వైకాపా ప్రభుత్వంలో చేసిన తప్పిదాలకు ఇప్పటి డీలర్లు, ప్రజలు ఎందుకు ఇబ్బంది పడాలని ప్రశ్నించారు. ఇక నుంచి బఫర్ తో సంబంధం లేకుండా డీలర్లకు పూర్తి కోటా బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే డీలర్లు కూడా రేషన్ కార్డు దారునికి తూకం తక్కువ లేకుండా బియ్యం అందించాలన్నారు. చాలా మంది పేదలకు రేషన్ బియ్యం ఆకలి తీరుస్తోందని.. ఇలాంటి చోట తూకాలు తక్కువ ఇస్తూ ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఇలాంటివి తన దృష్టికి వస్తే కచ్చితంగా డీలర్ షిప్ రద్దు చేసేందుకు కూడా వెనుకాడమని స్పష్టం చేశారు....

**రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే సునీత స్పందన...** చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు తహసీల్దార్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యల్ని చెప్పుకున్నారు. ఇందులో ఎక్కువగా భూసమస్యలు ఉన్నాయి. అలాగే ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం గురించి అర్జీలు ఇచ్చారు. భూసమస్యల్లో ఫ్రీ హోల్డ్, చుక్కల భూములు, అన్నదమ్ముల మధ్య భూ సమస్యలు వంటివి వచ్చాయి. ప్రతి అర్జీదారుడు చెప్పిన సమస్యను ఎమ్మెల్యే సునీత ఓపిగ్గా విన్నారు. కొన్ని సమస్యలకు ఎందుకు పరిష్కారం చూపలేదని రెవెన్యూ అధికారులను ఆరా తీశారు. ఎవరైనా ఒక సమస్య మీద వస్తే.. దాని పై వెంటనే స్పందించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై అప్పటికప్పుడు పరిష్కారం చూపకపోతే.. అవి క్రమంగా పెద్దవి అవుతాయన్నారు. అన్నదమ్ముల మధ్య పరిష్కారాలు కుటుంబసభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించుకుంటే బాగుంటుందన్నారు. ఇలాంటి వాటిని కోర్టుల వరకు తీసుకెళ్లి సమస్యల్ని పెద్దవి చేసుకోవద్దన్నారు. చుక్కల భూములు, ఫ్రీ హోల్ట్ వంటి వాటిని నిశితంగా పరిశీలించి రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపాలన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు....

## ఆంజనేయ ఆలయం

# పునః ప్రతిష్టాపన


**పుట్టపర్తి రూరల్:** గ్రామస్తులు, దాతలు, అలయకమిటి సభ్యుల సహాయ, సహకారాలతో ఆంజనేయ స్వామి దేవాలయం పునః ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభించ నున్నారు. గోరంట్ల మండలం చౌండూరు వాండ్లపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడి, ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈనెల 30 తేదీ న నిర్వహించునున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గతంలో వున్న పురాతన ఆంజనేయ స్వామి



దేవాలయాన్ని తొలగించి అదే స్థానంలో లక్షలాది రూపాయలు వెక్షించి గుడి నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభించనున్నారు. ఈ గుడి నిర్మాణం మొత్తం రాతి తోనే ఎంతో సుందరంగా నిర్మించారు. గుడి ముందు భాగాన 42 అడుగుల ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమా లు 26వ తేదీన ఉదయం 8 గంటలకు కలశస్థాపన, సాయంత్రం ఐదు గంటల నుండి గురు ప్రార్ధన గణపతి పూజతో పూజా కార్యక్రమాలు మొదలవుతాయని తెలిపారు. 27వ తేదీన ఉదయం 8 గంటలకు కలశారాధన, జలధివాసం, సాయంత్రం శ్రీరామచంద్రస్వామి హోమము నిర్వహించనున్నామని. 28వ తేదీన శ్రీ రుద్ర పారాయణము నారాయణ ఉపనిషత్తు పారాయణములు. సాయంత్రం పాపమాన సూక్త హోమము, ఆదివాసాంగ హోమం. 29న జ్ఞానాధివాసము, వస్త్రాది వాసము, అన్న ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతేకాక ఆఖరి రోజున 30వ తేదీన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ,మరియు ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించనున్నామని అనంతరం అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను గోరంట్ల భాస్కర్ క్షేమేంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నారని తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి భక్తాదులంతా ముందుకు రావాలని కోరారు. ఈ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులే , ఇతర గ్రామాలకు చెందినవారు, వృత్తిరీత్యా ఇతర ప్రాంతాలలో స్థిరపడిన వారు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించారని వారందరికీ ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐదు రోజులు భక్తులంతా పై కార్యక్రమంలో పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని కోరారు.

## జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న ఆదేశాలతో జిల్లాలో వాహనాల తనిఖీలు

**పుట్టపర్తి క్రైమ్ :** జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా యూటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు .ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్



బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# ప్రాణాంతక వ్యాధి మలేరియాను నిర్మూలిద్దాం

## : డీయంఅండ్‌హెచ్‌ఓ

**పుట్టపర్తి రూరల్:** ప్ర పంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రాణాంతక వ్యాధి మలేరియా బారినపడి ప్రాణాలు పోగొట్టుకున్నారని, ప్రాణాంతక వ్యాధి మలేరియాను నిర్మూలిద్దామని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఫిరోజా బేగం పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి లో ఏర్పాటుచేసిన సమావేశంలో శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న ప్రాణాంతక వ్యాధి మలేరియా అని, ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 16 దేశాల్లో దాదాపు 3.3 బిలియన్ ప్రజలు మలేరియా బారిన పడే ప్రమాదంలో ఉన్నారని, 2012లో ఈ వ్యాధి బారిన పడి ఆరు లక్షల 27 వేల మంది ప్రాణాలు కోల్పోయారని వీరిలో ఎక్కువ మంది పిల్లలు ఉండడం చాలా బాధాకరమని అనంతరం 2010 -2015 మధ్యకాలంలో మరణాల సంఖ్య 29 శాతానికి తగ్గిపోవడం సానుకూల పరిణామమని దీనిని పూర్తిగా నిర్మూలించడానికి చర్యలు చేపట్టాలని కోరారు." మలేరియా అంతం మనతోనే " అనే నినాద%శీ%, అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ మలేరియా నిర్మూలించడానికి సహకరించాలని, ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, యనమలపల్లి లో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. మానవహారం గా ఏర్పడి మలేరియా నిర్మూలనకు




పరిసరాలు,వ్యక్తి గత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదం, దోమతెరలు వాడండి, దోమకాటు పెను ప్రమాదమని,నీటి నిల్వాలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపియజేసి, మలేరియా, డెంగ్యూ వంటి వాటిని దూరంపెట్టండని కోరారు అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారులు డాక్టర్ జ్యోత్స్న , డాక్టర్ ముని చంద్రిక, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఏ ఎం ఓ లక్ష్మి నాయక్, మునిసిపల్ శానిటరీఇన్స్పెక్టర్ శివయ్య, డిఎంఓ ఆఫీస్ సిబ్బంది రమణయ్య, వెంకటేష్, గోపినాయక్, ఎం ఎస్ యు ఓ రమణయ్య, వి గఫార్ సూపర్వైసర్లు . రమణ ఎమ్మెల్ హెచ్ పి చంద్రకళ, సుశీలమ్మ, రామలక్ష్మి , ఏఎన్ఎంలు ,ఆషలు సిబ్బంది పాల్గొన్నారు .

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

## మలేరియా అంతమే...
# అంతిమ లక్ష్యం కావాలి

**ఇంచార్జ్ వైద్యాధికారి–సాయి కృష్ణ**

**బెల్లంకొండ ఏప్రిల్ 25,పల్లె సాక్షి,** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇంచార్జ్ వైద్యాధికారి డాక్టర్




సాయి కృష్ణ ఆధ్వర్యంలో మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీని డాక్టర్ సాయి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మలేరియా అంతం మనతో అంటూ ప్రతిజ్ఞ చేయించారు. మలేరియా అంతానికి మండల ఆరోగ్యశాఖ సిబ్బంది చేయవలసిన కృషి పలు సూచనలు తెలియజేశారు. అనా ఫిలిస్ అనే దోమ కుట్టడం వల్ల మలేరియా జ్వరాలు వస్తాయని అన్నారు. తీవ్రమైన చలి జ్వరం వాంతులు చెమటలు పోయుట తలనొప్పి ఒళ్ళు నొప్పులు లక్షణాలు ఉంటాయన్నారు. ఎవరైనా జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్స చేయించుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాష ఏఎన్ఎం ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కన్న కుటుంబానికి
# అండగా ఉంటాం...

**టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి.**

**మంత్రాలయం ఏప్రిల్ 25 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** టిడిపి కార్యకర్త ముక్కన్న కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి



బరోసా ఇచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని టీడీపీ కార్యకర్త ఇరుపన్న గారి ముక్కన్న గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాఘవేంద్ర రెడ్డి మృతుడి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రామిరెడ్డి గారి కుటుంబం మరియు తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు.

## ఇకపై ప్రతి శుక్రవారం...
# నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్

**టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి**

**మంత్రాలయం ఏప్రిల్ 25 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో



ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ ను ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ ల అభ్యర్ధన మేరకు శుక్రవారానికి మార్చడం జరిగిందని ఇక పై ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతులు స్వీకరిస్తున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఇంచార్జ్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన రెవిన్యూ సమస్యల వల్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. భూ సంభందిత సమస్యల వల్ల రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారనే సమాచారం అందిందని వీలైనంత త్వరగా రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇతర కార్యాలయాల్లో ఉన్న ఇబ్బందులను ఫోన్ ద్వారా పరిష్కరించారు. పరిష్కరించిన సమస్యల సంఖ్యను తదుపరి వారం నివేదికను టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి సంతాపం...!

**తెలియజేసిన గ్రామ టీడీపీ నాయకులు**

**పెద్దకడబూరు,ఏప్రిల్ 25 (టుడేపల్లెసాక్షి ):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారి ఆదేశాల మేరకు జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాద దాడి తెలుగుదేశం పార్టీ తరఫున త్రీవంగా ఖండిస్తున్నాము ని 28 మంది పర్యటనకులకు మృతి అత్యంత బాధాకరము మూడు రోజులపాటు సంతాప దినాలకు సందర్భంగా శుక్రవారం హెచ్.మురవణి, కల్లుకుంట గ్రామాలలో మంత్రాల నియోజకవర్గం ఇంచార్జ్ అయినటువంటి రాఘవేంద్ర రెడ్డి వారి ఆదేశాల మేరకు పెద్దకడబూరు మండలం హెచ్.మురవణి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థన చేయడం జరిగిందని తెలిపారు. మృతులలో కుటుంబాలకు ఉగ్రవాదుల దాడిలో గాయపడిన వారికి తెలుగుదేశం పార్టీ తరఫున సంపూర్ణ శాంతి బావం తెలియజేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో దుమ్ముల శివ, సత్తన్న, ఎంపీటీసీ జనార్ధన్, చిలక నరసింహులు, చిన్నరసన్న, ఆంజనేయ, ఉప్పర వీరేష్,విద్యా కమిటీ చైర్మన్ దస్తగిరి,విద్య కమిటీ వైస్ చైర్మన్ హుసేని,బిహెచ్ శ్రీనివాసులు,యువ యువ కులు నరసింహులు, మూర్తి, చెన్నకేశవులు, రామకృష్ణ, బార్కి నరసింహులు, వట్టిచాపల వీరాంజనేయులు, కల్లుకుంట గ్రామ టీడీపీ నాయకులు దాసప్ప రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదులపై కఠిన...
# చర్యలు తీసుకోవాలి : (ముస్లింలు)

**వెల్దుర్తి ఏప్రిల్ 25 పల్లె సాక్షి )** వెల్దుర్తిలో పెద్ద మసీదులో ముస్లింలు ముస్లిం మత పెద్ద తాజుదీన్ ఖాద్రి మాట్లాడుతూ కాశ్మీర్ లో ఫల్గామాలో హిందూ టూరిస్ట్ లపై పాకిస్తాన్



ఉగ్రవాదులు చేసిన దుర్ఘటన మరచిపోలేనిది ముస్లింలం ఖండిస్తున్నాం భారతదేశంలో హిందూ ముస్లింలు సోదర భావంతో అన్నదమ్ముల మెలుగుతున్న భారతదేశం అంటే హిందూ ముస్లింలు బాయ్ బాయ్ అని భారతదేశంలో జీవనం కొనసాగిస్తున్నాం. పాకిస్తానీ ఉగ్రవాదులు మత పిచ్చి పట్టి హిందువులపై చేసిన అరాచకాలు సహించలేము. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన చర్య సహించలేనిది సహించరానిది. ఇటువంటి వాటికి భారత్ లో ఉన్న ముస్లింలు సహించం ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని వారిని శిక్షించాలని భారతదేశం వైపు చూడకుండా వారిని కఠినంగా శిక్షించాలని. ముస్లింలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

## భూ కబ్జా దారులకు వత్తాసు పలుకుతున్న తహసిల్దార్‌పై
# చర్యలు తీసుకోవాలి..

**పోరుమామిళ్ల, ఏప్రిల్ : 25 : పల్లె సాక్షి** కడపజిల్లా శ్రీ అవధూత కాశి నాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామ రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 1122 లో వందల సంవత్సరాల



నివాసముంటున్న పెద్దల పల్లె చిన్నప్ప భూమిని బ్రహ్మంగారిమఠం మండలం లింగాలదిన్నె పల్లె గ్రామానికి చెందిన సుంకర రజిని అనే వ్యక్తి పోర్జరీ పట్టాలు సృష్టించి అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేసుకున్న ఆమెకు వత్తాసు పలుకుతున్న కాశినాయన మండలం తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ సమస్య కోర్టులో ఉందని ఈ భూమిని సర్వే చేయకూడదని అడ్వకేట్ ద్వారా నోటీసు పంపిన తహసిల్దార్ ఎవరి మాట లెక్కచేయకుండా మండల సర్వేయర్ ఆంజనేయులను సర్వేకు వెళ్లాలని ఆదేశించడం సరికాదన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోకపోతే తమ కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటామని వారు హెచ్చరించారు. తమ పేర్లను రికార్డులలో తొలగించి అక్రమంగా వారి పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని వారు ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా వారికి మద్దతు పలుకుతున్న రెవెన్యూ అధికారులపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. కోర్టును సైతం లెక్కచేయకుండా సర్వే నిర్వహిస్తున్నారంటే రెవెన్యూ అధికారులకు లక్షల రూపాయలు ముట్ట చెప్పినట్లు తెలుస్తోందని వారు ఆరోపించారు. సుంకర రజిని, భర్త నాగేంద్ర రెడ్డి అనే వ్యక్తి దళితుల భూములను టార్గెట్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితులమని తమను అధికారులు లెక్క చేయడం లేదంటూ వారు వాపోతున్నారు. వెంటనే తాసిల్దార్ మరియు భూ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులపై సమగ్ర విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అందరం ఏకమైతే...
# మలేరియా అంతం

**మలేరియా సబ్ యూనిట్ అధికారి ఐ సుబ్బరాయుడు**

**అట్లూరు, ఏప్రిల్ 25: పల్లె సాక్షి** ప్రపంచ మలేరియా డే దినోత్సవం సందర్భంగా "మలేరియా అంతం మాతోనే" మరియు "మనందరం ఏకమైతే మలేరియాను అంతం





చేయవచ్చు" అనే నినాదంతో శుక్రవారం అట్లూరు మండలంలోని అన్ని సచివాల పరిధిలోను మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అట్లూరు లో మలేరియా దినోత్సవం సందర్భంగా, ర్యాలీలు ప్రతిజ్ఞ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమలు పుట్టకూడదు, దోమలు పుట్టకూడదు, పరిసరాలు పరిశుభ్రత, నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె అమీదా బేగం మరో మెడికల్ ఆఫీసర్ ఎస్. మాధురి ఆధ్వర్యంలో మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి మురళీ కృష్ణ మరియు సిద్ధవటం సబ్ యూనిట్ మలేరియా అధికారి ఐ సుబ్బరాయుడు, పర్యవేక్షనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అట్లూరు నందు దోమల నివారణ గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా వ్యాప్తి గురించి మలేరియా అనాఫిలిస్ ఆడ దోమకాటు వల్ల వస్తుందని ,నివారణ పద్ధతులు, దోమలు కుట్టకూడదు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే పాటించాలి అలాగే మురికి గుంటల్లో అబేట్ ద్రావకాన్ని చల్లాలని, గ్రామస్తులకు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె హామీదా బేగం మెడికల్ డాక్టర్ %ూ% ఎస్ మాదురి, మెడికల్ ఆఫీసర్ మరియు సిహెచ్ఓ %జ% మురళీకృష్ణ, సబ్ యూనిట్ అధికారి ఐ సుబ్బరాయుడు, సబ్ యూనిట్ మలేరియా అధికారి, ఎం లక్ష్మీ దేవి పీహెచ్ఎన్ బి సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్, జి మాణిక్యమ్మ,, ఏఎన్ఎంలు ఆరోగ్య కార్యకర్తలు, హాస్పటల్ సిబ్బంది %దీ% పుష్ప లత, ల్యాబ్ టెక్నీషియన్ %ూ% సురేష్ ఫార్మాసిట్, స్టాఫ్ నర్స్ ఎన్ సులోచన పాల్గొన్నారు..

## సి ఏ ల్యాండ్ ను పరిశీలించిన....
# ఆర్డీఓ చంద్రమోహన్,సబ్ డి ఎఫ్ ఓ దివాకర్

**పోరుమామిళ్ళ, ఏప్రిల్ : 25 : పల్లె సాక్షి** పోరుమామిళ్ల మండలం ముసల్ రెడ్డి పల్లి రెవెన్యూ గ్రామ పొలంలో C.A. Land ప్రతిపాదన కోసం శుక్రవారం బద్వేల్ రెవిన్యూ డివిజనల్



అధికారి చంద్రమోహన్, ప్రొద్దుటూరు సబ్ డి.ఎఫ్.ఓ, దివాకర్ కలిసి క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఘునాథ రెడ్డి, మరియు రెవెన్యూ మరియు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పంట కోత యంత్రంతో జాగ్రత్త..!

**పని సులువైన వెన్నుంటే ప్రమాదాలు....రైతులు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు**

**బెల్లంకొండ ఏప్రిల్ 25,పల్లె సాక్షి,** మండలంలోని అన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాదిలో రబీ పంటకు కూడా సాగర్ జలాశయాలు పుష్కలంగా అందడంతో రైతులు సాగుచేసిన వరి చేతికి రావడంతో రైతులు పంట కోతలు మొదలు పెట్టారు. ప్రస్తుతం గ్రామాల్లో వరి కోతలు ముమ్మురంగా సాగుతున్నాయి. కోతలు గంటల్లోనే పూర్తి అవుతున్నాయి. రైతులు ధాన్యాన్ని కొందరు కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే మరికొందరు స్థానిక కొనుగోలుదారులకు అమ్ముకుంటున్నారు. పంట కోసే సమయంలో రైతులు యజమానులు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు



జరిగే అవకాశాలు ఉన్నాయి. యంత్రాల ద్వారా పని సులువుగా పూర్తవుతున్నాయి. పనులు చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. పంట కోసే సమయంలో పోలాల్లో విద్యుత్ లైన్లు ఉంటాయి. హార్వెస్టర్లకు ఆ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు. ట్రాక్టర్లలో ధాన్యం తీసుకెళ్ళే సమయంలో గట్టి కట్టలు తరలించేటప్పుడు విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది. అజాగ్రత్తగా ఉంటే వాహనాలతో పాటు ప్రాణాలకు ప్రమాదం తప్పదని అధికారులు సూచిస్తున్నారు.

